**టెండర్ నెం. 6** **దఖాస్తు వెల రు.250/-**

**ఓం సాయి** **శ్రీ సాయి** **జయజయసాయి**


## శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్
## (రిజిష్టర్ నెం. 646/92)
## దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాద్ – 500 060
## ఫోన్ నెం: 040–24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566

www.saisansthan.in


---

# వంట నూనె(అయిల్) సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు వివిధ రకముల కోరిన వంట నూనె సరఫరా చేయుటకు ఆసక్తి గల హోల్‌సెల్ మరియు రిటెల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ|| 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో తేది: 15.03.2018 సా||.04:00 గంటల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయములో టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు తేది.15.03.2018 గురువారము సా||. 5:30ని||లకు టెండర్లు తెరవబడును. ఈ టెండర్లు, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. వంటనూనెలను తేది. 01.04.2018 నుండి తేది. 31.03.2019 వరకు ఒక సంవత్సరము కాలం (12 నెలలు) ఫిక్స్‌డ్ ధరపై సరఫరా చేయవలెను.
3. వంట నూనె సరఫరా MRP ధర కంటే తక్కువగా ఉండవలయును.
4. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తూకము తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన వంట నూనె సరఫరా తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో 24 గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణికి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.

5. సరఫరాదారులు, మార్కెట్ ధరలకు (MRP) తమ ధరను తక్కువ మరియు దానిపై డిస్కౌంట్ ధరను కోట్ చేయవలెను.
6. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ధర, వంట నూనె టిన్స్, సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జిలు మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి.
7. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన 48 గంటలలోపు, సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో వంట నూనె సరఫరా చేయవలెను.
8. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత మరియు కొలతలను సరి చూసుకొని, వస్తువులు అందినట్టుగా ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC) పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత 24 గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు వస్తువులు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన పది పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పెకైము మొత్తము చెల్లించబడుతుంది.
10. సంస్థాన్ ట్రస్ట్ వారిచే చెల్లింపులకు ఇన్‌కమ్‌ట్యాక్స్ వారి నిభందనల ప్రకారము అవసరమైన ఎడల T.D.S మినహాయించబడుతుంది.
11. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము (48 గంటల నుండి – 7 రోజుల వరకు) లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం దరలో 10% ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.
12. నిర్దేశించిన తేదికి 7 రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో వంట నూనె సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసె అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.
13. GST మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ యొక్క GST రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫార్మ్ జతపరచవలెను.

14. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదైనా ఇతర చట్ట విరుద్దమైన విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.
15. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
16. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.
17. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.
18. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ.**10,000/-** (రూపాయలు పది వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ , చారిటి దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.
19. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు రు.**250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చారిటి దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తు రుసుం కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.
20. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను ఆమోదింపబడవు.
21. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.
22. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్దుడై వంట నూనె సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

23. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

24. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

25. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

కార్యవర్గము

ఓం సాయి　　　　　　　శ్రీ సాయి　　　　　　　జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాద్-5000 60**

**ఫోన్: 24066566**

www.saisansthan.in

---

# వంట నూనెల సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

| ఏజెన్సీ యొక్క<br>యజమాని/<br>పాస్ సైజు ఫోటో<br>పాస్ పోర్టు సైజు |
|---|

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
   అకౌంట్ దారుని పేరు _______________________________________________

**బ్యాంక్ పేరు ______________________________**

**బ్యాంక్ బ్రాంచ్ పేరు ________________________**

**IFSC Code. _____________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ,పంటనూనెల సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం:

# సరఫరా చేయవలసిన వంట నూనెల వివరములు

*(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).*

| క్రమ సంఖ్య | బ్రాండ్ కంపినీలు మాత్రమే | యూనిట్ | ధర |
|---|---|---|---|
| I | సన్ ఫ్లవర్ రిఫైన్డ్ నూనె | | |
| | గోల్డ్ డ్రాఫ్ –బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | శీతల్ డ్రాఫ్–బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | ఫ్రీడమ్ –బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | fortune –బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | sun life –బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | sun drops –బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | విజయ బ్రాండ్ | per 15 kgs-Tin | |
| II | పల్లి రిఫైన్డ్ నూనె | | |
| | ప్రియ బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | విజయా బ్రాండ్ | per 15 kgs-Tin | |
| | దార బ్రాండ్ | per 15 kgs-Tin | |

| | | | |
|---|---|---|---|
| | కర్నూల్ బ్రాండ్ | per 15 kgs-Tin | |
| III | నువ్వుల నూనె | per 15 kgs-Tin | |
| | Idhiyam Brand | per 15 kgs-Tin | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

ఫోన్ నెం.